ధాన్యం బస్తాలను గోదాములకు తరలించాలి

నల్లబెల్లి, జూన్ 1: కొనుగోలు కేంద్రాల్లో కాంటాలై నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను తక్షణమే గోదాములకు తరలించాలని నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణికి సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కపెల్లి రమేశ్ ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని రాంపూర్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటా పెట్టి 15 రోజులు గడుస్తుందని, అధికారులు లారీలు అందుబాటులో లేవని చెబుతూ తాత్సారం చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాలు కురిస్తే కాంటాలైన ధాన్యం బస్తాలు తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఇల్లందుల సాంబయ్య, రైతులు ఆవాల సంపత్‌రావు, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

నర్సంపేట/ కరీమాబాద్, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నియోజకవర్గ శ్రేణులకు, ఉద్యమకారులకు, ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో, పట్టణాలు, మున్సిపాలిటీ పరిధిలో విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అమరవీరుల స్థూపాల వద్ద నివాళులు అర్పించి తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేయాలని కోరారు. కాగా, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 2న రంగశాయిపేటలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకు జెండావిష్కరణ చేపట్టి ప్రతిజ్ఞ చేయించనున్నట్లు పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గ పార్టీ శ్రేణులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

త్వరలో 'మల్టీ సూపర్ స్పెషాలిటీ' సేవలు

పరిశీలిస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని, వైద్యాధికారులు

వరంగల్ చౌరస్తా, జూన్ 1: మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు మరో మూడు నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఎంజీఎంహెచ్, హనుమకొండ జిల్లా వైద్యాధికారులతో కలిసి హాస్పిటల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. మిగతా పనులను వేగంగా చేపట్టాలని కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు ఖమ్మం, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు 19.65లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో 90శాతం పూర్తవగా వైద్యసేవలు అందించేందుకు అవసరమైన యంత్ర పరికరాల బిగింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వైద్య సిబ్బందిని నియమించే ప్రక్రియ కొనసాగుతున్నదని, కిందిస్థాయి ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యం కల్పించేందుకు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఎంజీఎంహెచ్ సూపరింటెండెంట్ పీ హరీశ్‌చంద్రారెడ్డి, హనుమకొండ డీఎంహెచ్‌వో అప్పయ్య, ఎంజీఎంహెచ్ విభాగాధిపతులు, వైద్యాధికారులు ఉన్నారు.

'అవతరణ' వేడుకలకు ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

కరీమాబాద్, జూన్ 1: ఈనెల 2న ఖిలావరంగల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించేందుకు సోమవారం అధికారులు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర దేవాదాయ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖతోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిపై మంత్రి ప్రసంగం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

'ప్రజావాణి'కి 173 దరఖాస్తులు

ఓ సిటీ, జూన్ 1: ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన 'ప్రజావాణి'కి వివిధ సమస్యలపై 173 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ సత్యశారద వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించిన 'ప్రజావాణి'కి 140 దరఖాస్తులు రాగా, వరంగల్ డివిజన్‌లో 22, నర్సంపేట డివిజన్‌లో 11 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలు నేరుగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను పిలిచి దరఖాస్తులు ఎంక్వైరీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వైవీ గణేశ్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నాగపద్మజ, అధికారులు పాల్గొన్నారు.

బాల వికాస వాటర్‌ప్లాంట్‌కు సర్పంచ్ తాళం

నెక్కొండ, జూన్ 1: మండలంలోని బంజరుపల్లిలో కాంగ్రెస్ నాయకుడికి లబ్ధిచేకూర్చేందుకు బాల వికాస వాటర్ ప్లాంట్‌కు సర్పంచ్ రమేశ్ తాళం వేశారని బాలవికాస కమిటీ అధ్యక్షుడు సుమన్ ఆరోపించారు. దీంతో 'బాల వికాస'లో సభ్యత్వం తీసుకున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వేసవిలో ప్రజలను ఇబ్బందులు పెట్టడం సరికాదని తెలిపారు.

నర్సంపేట : పట్టణంలో మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసిన పోలీసులు

నెక్కొండ: మధురానగర్ పీఎస్‌లో నెక్కొండ మాజీ సర్పంచ్‌లు

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

- పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్
- అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్లకు తరలింపు

పర్వతగిరి: అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు

నర్సంపేట/ నెక్కొండ/పర్వతగిరి, జూన్ 1: మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం క్యాంపు ఆఫీస్ వద్ద నిరసన తెలిపేందుకు సోమవారం తెల్లవారుజామున వెళ్తుండగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. నర్సంపేటలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కొడారి రవన్న, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ నామాల సత్యనారాయణ, లక్నెపల్లి, ముత్తోజిపేట, రాజుపేట మాజీ సర్పంచ్‌లు గొడిశాల రాంబాబుగౌడ్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, బానోత్ దస్రూనాయక్ అరెస్ట్ అయ్యారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా హామీ నెరవేర్చలేదన్నారు. మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు ఖండించారు. నెక్కొండ మండల మాజీ సర్పంచ్‌లను జూబ్లీహిల్స్ వద్ద అరెస్ట్ చేయడంపై మాజీ సర్పంచ్‌లు సంగని సూరయ్య, మాదాసు రవి, బోంపెల్లి రాజేశ్వర్‌రావు, బాదావత్ స్వరూపారవి, సింగారపు భాస్కర్ మాట్లాడారు. శాంతియుతంగా వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని తెలిపారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా, పర్వతగిరి మండలంలో మాజీ సర్పంచులను వారి ఇళ్ల వద్దే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు అమడగాని రాజు యాదవ్, సోమారం సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఈర్యానాయక్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి ఉన్నారు.

పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనాలు చెల్లించాలి

కలెక్టరేట్ ఆవరణలో మాట్లాడుతున్న వర్ధన్నపేట మాజీ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

ఓ సిటీ, జూన్ 1: పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనాలు చెల్లించాలని వర్ధన్నపేట మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అంగోత్ అరుణ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు పూజారి సుజాత రఘు, తోటకూరి రాజమణి, తుమ్మల రవీందర్, కోదాడి పద్మా దేవేందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ సత్యశారదకు సోమవారం 'ప్రజావాణి'లో వినతిపత్రం అందజేశారు. పెండింగ్ బిల్లులు, 36 నెలల గౌరవ వేతనాలు చెల్లించకపోడంతో తాము తీవ్ర అవస్థలు పడుతున్నట్లు కలెక్టర్‌కు తెలియజేశారు. వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల తమకు గౌరవ వేతనం, చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రావడం లేదని ఆరోపించారు. తమ హయాంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో చేసిన పనుల బిల్లులు ఇవ్వకపోవడం అన్యాయమని తెలిపారు. 2022లో నిర్వహించిన శానిటేషన్, ఇతర పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, 2024లో దసరా, బతుకమ్మ ఉత్సవాలకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. తమ సమస్యలపై గతంలో చాలాసార్లు 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. గౌరవ వేతనాలు, బిల్లులు రాక కుటుంబాలను పోషించలేకపోతున్నామని వాపోయారు. కాగా, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అరుణ 'ప్రజావాణి'కి తన 16నెలల పసిబిడ్డతో మండుటెండలో వచ్చారు. కారు అలవెన్స్, గౌరవ వేతనం చెల్లించలేదని పేర్కొన్నారు. పసిబిడ్డతో మండుటెండలో రావడం కలచివేసింది.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

'ప్రజా సమస్యలపై పట్టింపులేని చైర్మన్'

వర్ధన్నపేట, జూన్ 1: మున్సిపల్ చైర్మన్, అధికారులు ప్రజా సమస్యలపై పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్లు గుజ్జ వీరన్న, తిరుపతి, సురేశ్, బీఆర్ఎస్ నాయకులు తూళ్ల కుమారస్వామి, తుమ్మల యాకయ్య, గోధుమల మధు విమర్శించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పాలక మండలి బాధ్యతలు తీసుకొని మూడు నెలలు పూర్తయినా ఒక్క జనరల్‌బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. మే 21న వర్ధన్నపేట మున్సిపాలిటీ పాలక కౌన్సిల్ సమావేశం ఉంటుందని కలెక్టర్ చెప్పినా అధికారులు, చైర్మన్ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు తుమ్మల శ్రీధర్, నవీన్, రాజశేఖర్, వసంత్‌నాయక్ పాల్గొన్నారు.

'పొలాల్లో వ్యర్థాలను తగులబెట్టొద్దు'

దుగ్గొండి, జూన్ 1: పొలాల్లో వ్యర్థాలను తగులబెట్టొద్దని నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం వెంకటాపురంలో మక్కజొన్న కొనుగోలు సెంటర్ వద్ద రైతులతో ఆయన మాట్లాడారు. శివాజీనగర్‌లో మక్కజొన్న చేనులో మంటలు చెలరేగి పక్కనున్న కోళ్లఫారానికి వ్యాపిస్తుండగా పోలీసులు గ్రామస్తులతో కలిసి ఆర్పేశారు. సీఐ సాయిరమణ, ఎస్సై రావుల రణధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు 'అరూరి' పరామర్శ

కాశీబుగ్గ, జూన్ 1: నగరంలోని 19వ డివిజన్‌లో ఇటీవల మృతిచెందిన దుబ్బ వీరలక్ష్మీ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ సోమవారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మృతురాలి కుమారుడు బీఆర్ఎస్ నాయకుడు దుబ్బ శ్రీనివాస్‌కు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. బాలాజీనగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పస్తం యాదగిరి అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. సుందరయ్యనగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు జావిద్ తండ్రి జానీమియా ఇటీవల మృతిచెందగా పరామర్శించారు. ఏనుమాములకు చెందిన సారం జీవశాస్త్రి తల్లి కమలమ్మ ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. నేరెళ్ల రాజు, బండి రజిని, కేతిరి రాజశేఖర్, గండ్రాతి భాస్కర్, ముడుసు నరసింహ, నాగబోయిన మాధవి, పత్రి రాజపోషాలు, పత్రి సుభాశ్ పాల్గొన్నారు.

కొత్తవాడలో చేనేత మగ్గాలు బంద్

కాశీబుగ్గ, జూన్ 1: రాష్ట్ర ప్రభుత్వం టెండర్ విధానాన్ని రద్దు చేసి టెస్కో ద్వారా చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 1 నుంచి కొత్తవాడలో మగ్గాలను నిరవధికంగా బంద్ చేశారు. టెస్కో ద్వారా చేనేత వస్తువులను ఖరీదు చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలని కోరారు. వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో సుమారు 30వేల కుటుంబాలు చేనేత వృత్తిపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ శాఖల మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపీలతోపాటు ఐఏఎస్ అధికారులను కలిసి తమ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

పెండింగ్ పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శివకుమార్

గీసుగొండ, జూన్ 1 : గ్రేటర్ వరంగల్ 15, 16 డివిజన్లలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకుడు సుంకరి శివకుమార్ అన్నారు. 16వ డివిజన్ ధర్మారంలో ఆయన పర్యటించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మహతి జంక్షన్ వద్ద డ్రైనేజీ నీరు నిల్వ ఉండకుండా కల్వర్టు నిర్మించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం డివిజన్లకు భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులకు నిధులకు ఇవ్వకపోవటంతో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఆర్పీని సొంత మండలానికి కేటాయించాలి

డీఈవోకు వినతిపత్రం ఇస్తున్న ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నరేశ్

గిర్మాజీపేట, జూన్ 1: డీఈవో కార్యాలయంలోని మహిళా సీఆర్పీ శ్రీమాతను దుగ్గొండి ఎంఆర్సీకి బదిలీ చేయాలని ఏబీఎస్ఎఫ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ సోమవారం డీఈవో రంగయ్య నాయుడికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో పనిచేసే సీఆర్పీలు డీఈవో కార్యాలయంలో ఏళ్లుగా విధులు నిర్వర్తించడం వల్ల పాఠశాలల పర్యవేక్షణ, విద్య కార్యక్రమాల అమలుపై ప్రభావం పడుతోందన్నారు. ఏబీఎస్ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

5లోగా మక్కలు తీసుకురావాలి

కరీమాబాద్, జూన్ 1: రైతులు ఈనెల 5లోగా మక్కలు మండలంలోని కొనుగోలు సెంటర్‌కు తీసుకురావాలని ఖిలావరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కేడల జనార్దన్ తెలిపారు. మండలంలోని మక్కల కొనుగోలు దాదాపుగా పూర్తయ్యిందని పేర్కొన్నారు. ఇంకా ఉంటే తీసుకురావాలని సూచించారు.

బోనాల కిషన్‌కు అత్యున్నత సేవా పురస్కారం

హనుమకొండ, జూన్ 1 : పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రకటించే ప్రతిష్టాత్మక 'మహోన్నత సేవా పతకం – 2026'కు వరంగల్ టీజీ ఎన్పీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, అదనపు ఎస్పీ బోనాల కిషన్ ఎంపికయ్యారు. 1995 బ్యాచ్‌కు చెందిన ఆయన ఎస్సైగా వరంగల్ రేంజ్ పరిధిలో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. సుమారు 31 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో నిజాయితీ, క్రమశిక్షణ, సాహసోపేతమైన విధి నిర్వహణతో ఆదర్శంగా నిలిచారు. కెరీర్‌లో ఎలాంటి విమర్శలకు తావులేకుండా, స్వచ్ఛమైన సేవా రికార్డును కలిగి ఉన్నారు. అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం అదనపు ఎస్పీ హోదాలో ఎన్పీడీసీఎల్‌లో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ములుగు, నర్సంపేట, దుగ్గొండి, భూపాలపల్లి, పరకాల ప్రాంతాల్లో అసమాన సేవలు అందించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. ఈ పురస్కారం ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ప్రోత్సాహంతో దక్కిందని బోనాల కిషన్ పేర్కొన్నారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఈ గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు ఆయనకు పోలీస్ ఉన్నతాధికారులు, విద్యుత్ శాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతగా పనిచేయాలి

సుబేదారి, జూన్ 1: విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం హనుమకొండలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో శాఖపరమైన సమస్యలపై దర్బార్ సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిజాయితీగా పనిచేయాలని సూచించారు. సోషల్‌మీడియా ప్రభావం అధికంగా ఉన్నందున తప్పుడు పనులు చేయొద్దన్నారు. వ్యక్తిగత సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఖైదీల ఎస్కార్ట్ డ్యూటీలు, ఇంక్రిమెంట్లు, విశ్రాంతి గదుల సమస్యలను సిబ్బంది సీపీ దృష్టికి తీసుకొచ్చారు. కాగా, కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించే రాష్ట్ర ఆవరణ వేడుకలను సీపీ పరిశీలించారు. పరేడ్ మైదానంలో ఏర్పాట్లు, భద్రత చర్యలను పర్యవేక్షించారు.

19 మందికి ఉత్తమ, సేవా పతకాలు

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రతిభ చాటి ఉత్తమ, సేవా పతకాలకు ఎంపికైన పోలీసు అధికారులు, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వీరిలో ఉత్తమ సేవా పతకాలకు ఏఆర్ ఎస్సై ఎండీ షర్ఫుద్దీన్, సీసీఆర్‌బీ విభాగం ఏఎస్సై పీ వెంకట్‌రెడ్డి, ఏఆర్ ఎస్సై పీ మల్లారెడ్డి ఎంపికయ్యారు. అలాగే, సేవా పతకాలకు పర్వతగిరి ఇన్‌స్పెక్టర్ రాజ్‌గోపాల్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత, క్రైమ్స్ విభాగం ఇన్‌స్పెక్టర్ ఏ రాఘవేందర్, పరకాల ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, పీ స్పార్జన్‌రాజ్, ఎస్సై పీ శ్రీనివాస్, ఏఆర్ ఎస్సై అబ్దుల్ కరీం, ఏఎస్సై కే నరసింహారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఎస్ శ్రీనివాస్‌రావు, సిబ్బంది ఉస్మాన్, ఈ శ్రీనివాస్, నరసింహారావు, మనోహర్, తిరుపతిరావు, భిక్షపతి, యాకయ్య, జనార్దన్ ఎంపికయ్యారు.

గ్రీవెన్స్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

వరంగల్, జూన్ 1 : గ్రీవెన్స్‌లో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు, వినతుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని గ్రేటర్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్‌లోని కౌన్సిల్‌హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో నగర ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. 11వ డివిజన్ రంగంపేటలోని శివాలయం కాలనీలో డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. 42వ డివిజన్ విశ్వనాథకాలనీలోని అభయాంజనేయ స్వామి ఆలయం పక్క వీధిలో డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు వినతిపత్రం సమర్పించారు. 40వ డివిజన్ ప్రగతి నగర్‌లో డ్రైనేజీ నిర్మాణం అసంపూర్తిగా నిలిపివేయడంతో మురుగు నీరు ఇళ్లలోకి వస్తోందని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఏనుమాముల మార్కెట్ రోడ్డులోని లక్ష్మిగణపతి కాలనీలో రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు విన్నవించారు. 21వ డివిజన్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ పక్క గల్లీలో పైపులైన్ కోసం రోడ్డును తవ్వి వదిలేశారని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రీవెన్స్‌లో మొత్తం 71 వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. డీఎఫ్‌వో శంకరలింగం, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, ఎంహెచ్‌వో రాజేశ్, పన్నుల అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన అదనపు కమిషనర్ జోనా



గ్రేటర్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్‌ను కలిసిన బల్దియా అదనపు కమిషనర్ జోనా

వరంగల్, జూన్ 1 : వరంగల్ మహా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా జోనా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల క్రితం బదిలీల్లో హనుమకొండ జిల్లా మెప్మా పీడీగా విధులు నిర్వర్తిస్తున్న జోనాను బల్దియా అదనపు కమిషనర్ పోస్టింగ్ ఇచ్చారు. దీంతో గ్రేటర్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. సాయంత్రం బల్దియా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. బల్దియా కార్యదర్శిగా వచ్చిన అనిల్‌బాబు సైతం బాధ్యతలు స్వీకరించారు.

బల్దియాలో భారీగా బదిలీలు

వరంగల్, జూన్ 1 : గ్రేటర్ కార్పొరేషన్‌లోని ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో భారీగా బదిలీలు జరిగాయి. ఈమేరకు సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. బల్దియా డీఈలు కార్తీక్‌రెడ్డి (పబ్లిక్ హెల్త్, వరంగల్ సర్కిల్), రవికిరణ్ (జీహెచ్ఎంసీ) ఏఈలు నరేశ్ (మహబూబాబాద్), ప్రవీణ్‌కుమార్ (పరకాల) మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ సిటీప్లానర్ శ్రీనివాస్‌రెడ్డి (నిజామాబాద్ కార్పొరేషన్), టీపీఎస్‌లు కే సుమన (పరకాల మున్సిపాలిటీ), ఎస్ శ్రీకాంత్ (హుజురాబాద్), సీహెచ్ వెంకటరమణ (మహబూబాబాద్ మున్సిపాలిటీ), సీనియర్ అసిస్టెంట్‌లు పీ లింగమూర్తి (నర్సంపేట మున్సిపాలిటీ), జీ దేవరాజ్ (పరకాల మున్సిపాలిటీ), ఈ ఇజ్రాయిల్ (నర్సంపేట మున్సిపాలిటీ), జూనియర్ అసిస్టెంట్ ఉపేంద్ర (పరకాల మున్సిపాలిటీ), సానిటరీ ఇన్‌స్పెక్టర్ వీ కరుణాకర్ (వర్ధన్నపేట మున్సిపాలిటీ)లకు బదిలీలు అయ్యారు. హెల్త్ అసిస్టెంట్లు సుద్దాల యాకూబ్‌పాషా (మరిపెడ మునిపాలిటీ), సింగారపు స్వామి (మదిర మున్సిపాలిటీ), పేరాల రమేశ్ (డోర్నకల్ మున్సిపాలిటీ), పీ అనిల్ (వర్ధన్నపేట మున్సిపాలిటీ), జే పరమేశ్ (తొర్రూర్ మున్సిపాలిటీ), ఇస్రం రవిరాజ్ (ఖమ్మం కార్పొరేషన్), చీకటి ప్రకాశ్ (కొత్తగూడెం మున్సిపాలిటీ), వార్డు ఆఫీసర్ ఎం రాకేశ్ (పరకాల మున్సిపాలిటీ)కు బదిలీ అయ్యారు. ఇతర మున్సిపాలిటీల నుంచి పలువురు ఉద్యోగులు బల్దియాకు బదిలీ అయ్యారు. పరకాల మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జీ శ్రీనివాస్ బల్దియాలో ఆర్వోగా, నర్సంపేట మున్సిపాలిటీ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణ బల్దియా ఆర్వోగా బదిలీపై వచ్చారు. సీనియర్ అసిస్టెంట్లుగా పరకాల నుంచి శ్రవణ్‌కుమార్, నర్సంపేట నుంచి సుస్మిత, పరకాల నుంచి శ్రీనివాస్ బదిలీపై వచ్చారు. టీపీఎస్‌లుగా ప్రవీణ్ (మహబూబాబాద్), ఖురేశ్ (పరకాల), అవినాశ్ (ఇల్లందు) మున్సిపాలిటీ నుంచి బల్దియాకు బదిలీపై వచ్చారు.

మాధవికి ఘన సన్మానం

మాధవి – వెంకటకృష్ణ దంపతులను సన్మానిస్తున్న ఆలయ బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు

గిర్మాజీపేట, జూన్ 1: భగవద్గీత మొత్తం ఆశువుగా 57 నిమిషాల 54 సెకండ్లలో పఠించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన నగరానికి చెందిన కొత్త మాధవిని వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవ కమిటీ, మహాత్మాగాంధీ రోడ్ పరపతి సంఘం కమిటీ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇరుకుల్ల రమేశ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మాధవి – వెంకటకృష్ణ దంపతులకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన చకిలం ఉపేందర్, మైసూర్ దత్తపీఠంలో గోల్డ్ మెడల్ సాధించిన కలికోట వర్షవినోద్‌ను సంయుక్తంగా సభ్యులు సన్మానించారు. అర్చకులు ఆరుట్ల రామాచార్యులు, కృష్ణమాచార్యులు, కార్యదర్శి అకినపల్లి సత్యనారాయణ, కోశాధికారి బెజుగం రజినీకాంత్, ఎలాగందుల రమేశ్, పీఆర్‌వో గంగిశెట్టి హరినాథ్, పాలరపు పనేష్, దివ్వెల శ్రీనివాస్, పుల్లూరు ప్రవీణ్, పసునూరి శ్రీనివాస్, ఉమామహేశ్వర్, గౌరిశెట్టి శ్రీనివాస్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

వర్ధన్నపేట, జూన్ 1: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు తుమ్మల సాంబయ్య, గుగులోత్ గోపి, తాటికాయల మల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణకు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జీపీ కార్మికుల కనీసం వేతనం రూ.26వేలు చేసి, గ్రీన్ చానల్ ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసి, సిబ్బందికి 2వ పీఆర్‌సీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★For Sale East facing 350 sq.yards plot prime locality in Advocates colony Hanumakonda **7989497050/ 9866191842.**

NTW-345622

DOCUMENT MISSING

★I, **YENGALA BHASKAR, S/o. YENGALA LAXMI KANTHAM,** R/o. H.No.11-18-1045, Kashibugga, Warangal District, T.G-506002. I lost Original Regd. Gift Settlement Cancellation Deed bearing Doct.No.896/2011 on 15-01-2011 While traveling From Kashibugga to Warangal Chowrastha of Warangal Dist and not traced out till today. If any one it is Traced Please Contact above Address.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...

9182777552 HANAMKONDA
9182777563 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

ప్రసాదిత్య ARC లిమిటెడ్
గతంలో పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్: డి.నెం.1-55, రాజ ప్రసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మస్జిద్ బండా రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84, CIN: 67120TG2007PLC053327, ఫోన్: 040-41413333, ఇమెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

మెస్సర్స్ ఎంఎస్ఆర్ మెగా బయో పవర్ లిమిటెడ్ యొక్క ఖాతాలో సెక్యూర్డ్ ఆస్తి అమ్మకం కొరకు టెండర్స్-కమ్-వేలం

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు 9(1)కు నిబంధన చూడండి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు 9(1)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.
మెస్సర్స్ ఎంఎస్ఆర్ మెగా బయో పవర్ లిమిటెడ్ నుండి మెస్సర్స్ ప్రసాదిత్య ARC లిమిటెడ్ (PARC) (గతంలో పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (paras))కు చెల్లించవలసిన **బకాయి 30.04.2026 నాటికి రూ.167,49,01,194/- (ఒక వంద అర్వై ఏడు కోట్ల నలభై తొమ్మిది లక్షల ఒక వేయి ఒక వంద తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)** ప్లస్ దానిపై తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో సహా రాబట్టుకొనుటకు దిగువ పేర్కొన్న తేదీ, సమయం మరియు ప్రదేశంలో **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" మరియు "ఉన్నవి ఉన్నట్లుగా"** ప్రాతిపదికన సీల్డ్ టెండర్లు కమ్ వేలం ద్వారా SARFAESI చట్టంలోని నిబంధనల ప్రకారం, దిగువ సంతకందారుచే దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి విక్రయించబడుతోందని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

రిజర్వ్ ధర: రూ.2,75,00,000/-	బయానా: రూ.27,50,000/-

పి. నర్మదకు చెందిన, వరంగల్ జిల్లా, హనుమకొండ, సహకార్ నగర్‌లో గల ఆస్తి, సర్వే నెం. 1000 లోని ప్లాట్ నెం. 91 & 92, ఇంటి నెం. 1-9-1141, 494 చదరపు గజాల (247+247) విస్తీర్ణపు భూమి మరియు భవనం, గ్రౌండ్ ఫ్లోర్: 2044.50 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు: 1609.50 చదరపు అడుగులు. ప్లాట్ నెం. 91 (247 చదరపు గజాలు) యొక్క సరిహద్దులు– తూర్పు: ప్లాట్ నెం. 106; పశ్చిమం: 33' రోడ్డు; ఉత్తరం: ప్లాట్ నం.92; దక్షిణం: ప్లాట్ నం.90. ప్లాట్ నం.92 (247 చ. గజాలు) సరిహద్దులు– తూర్పు: నర్సయ్య ప్లాట్ 105; పడమర: 33 రోడ్; ఉత్తరం: కె.సరోజినికి చెందిన ప్లాట్ నం.93; దక్షిణం: ప్లాట్ నం.91.

రుణభారాలు/లిటిగేషన్ జాబితా: లేవు.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనల కోసం, M/s ప్రసాదిత్య ARC లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా, www.paras.org.in/tendersలో అందించిన లింక్‌ను చూడండి.
షెడ్యూల్ ఆస్తి(ల) అమ్మకం, సర్వీస్ ప్రొవైడర్ **http://www.bankeauctions.com** వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్-వేలం అమ్మకం" పద్ధతిని అనుసరించి నిర్వహించబడుతుంది. ఇ-వేలం తేదీ, బిడ్ ఫారం దాఖలు చేయడానికి చివరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంపుదల మొత్తం మరియు ఇ-వేలం సమయం వంటి వివరాలు కింద పేర్కొనబడ్డాయి:

వేలం తేదీ	బిడ్ పెంపుదల మొత్తం	వేలం సమయం
07.07.2026	రూ.3,00,000/-	మ.12.00 గం.

* ఇ-వేలం సమయం – ప్రతి 5 నిమిషాలకు ఆటో పొడిగింపు నిబంధనతో, అనగా, వేలం ముగియడానికి ముందే బిడ్ వేస్తే, ఇ-వేలం ముగింపు సమయం ప్రతి 5 నిమిషాలకు పొడిగించబడుతుంది.
ఈ అమ్మకంలో, సర్వీస్ ప్రొవైడర్ https://www.bankeauction.com వెబ్‌సైట్ ద్వారా జరిగే "ఆన్‌లైన్ ఇ-వేలం"లో పాల్గొనవలసిందిగా సాధారణ ప్రజలకు సూచించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరాలు: – మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి: (1) శ్రీ ధరణి కృష్ణ, సంప్రదింపు నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి: (1) dharani.p@c1india.com & (2) andhra@c1india.com
పాల్గొనదలచినవారు/బిడ్డర్లు వివరణాత్మక నియమనిబంధనల కోసం https://www.bankeauctions.com మరియు www.paras.org.in/tenders వెబ్‌సైట్‌లను పరిశీలించాలని సూచించడమైనది. అలాగే, తమ బిడ్ ఫారంలను దాఖలు చేయడానికి మరియు ఇ-వేలం అమ్మకపు కార్యకలాపాలలో పాల్గొనడానికి, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం గురించి ఆన్‌లైన్ శిక్షణ మొదలైన వాటి కోసం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసి ఉంటుంది.
పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు బయానా మొత్తాన్ని RTGS/NEFT/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క దిగువ పేర్కొన్న ఇ-వేలం కలెక్షన్‌కు జమ చేయాలి:

ఖాతా నెం.	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	మెస్సర్స్ ప్రసాదిత్య ARC లిమిటెడ్
బ్యాంకు	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాఖ	మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ – పంజాగుట్ట హైదరాబాద్
IFSC కోడ్	UBIN0577901

వేలంలో పాల్గొనదలచిన బిడ్డర్లు, పైన పేర్కొన్న వేలం పట్టికలో సూచించిన చివరి తేదీలోగా, బయానా డిపాజిట్ చేసినట్లు రుజువు, పాన్ కార్డ్, ఆధార్, చిరునామా మరియు గుర్తింపు రుజువు వంటి అవసరమైన వివరాలతో బిడ్ ఫారాలను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలని సూచించడమైనది.
కాగోరు బిడ్డర్లు, తగువిధంగా పూర్తి చేసిన బిడ్ ఫారం యొక్క హార్డ్ కాపీని, పైన పేర్కొన్న పత్రాల స్వీయ-ధృవీకరించిన కాపీలతో పాటు, రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా, 06.07.2026 తేదీన సాయంత్రం 05.00 గంటలలోపు దిగువ చిరునామాకు చేరేలా పంపాలి:
శ్రీ కె.వి. రామకృష్ణ ప్రసాద్, అధీకృత అధికారి, మెస్సర్స్ ప్రసాదిత్య ఏఆర్‌సి లిమిటెడ్ (గతంలో పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్), డోర్ నెం. 1-55, 4వ అంతస్తు, 'రాజా ప్రసాదము', మసీద్ బండా రోడ్, కొండాపూర్, హైదరాబాద్ 500 084. తపాలా ఆలస్యాలు పరిగణించబడవు. ఇ-వేలంలో పాల్గొనడానికి ముందు, వేలం వేయాలనుకునే వారు ఆస్తులను సందర్శించి, ఆస్తి వివరాలు మరియు సంబంధిత ఎస్.ఆర్.ఓ వద్ద దాని రిజిస్ట్రేషన్ యోగ్యత గురించి పూర్తిగా నిర్ధారించుకోవాలని సూచించడమైనది.
ఆస్తిని తనిఖీ చేయవలసిన తేదీ మరియు సమయం: 25.06.2026, ఉదయం 10.00 గంటల నుండి సా. 4.00 గంటల మధ్య మాత్రమే.
ఈ-వేలం అమ్మకం కింద ఉన్న టైటిల్ ప్రాపర్టీ గురించి తగిన శ్రద్ధ వహించి, సంతృప్తి చెందడం కోసం, ఆసక్తిగల పాల్గొనేవారు వివరణాత్మక విచారణలు, నియమ నిబంధనలు, సందేహాలు, మార్గదర్శకత్వం, షెడ్యూల్ ఆస్తి తనిఖీ, టైటిల్ డీడ్ల కాపీలు మరియు తాజా రుణభారాల సర్టిఫికేట్ల పరిశీలన కొరకు శ్రీ కె.వి. రామకృష్ణ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్, (సంప్రదించవలసిన మొబైల్ నెం. 91-9652250044 – ఆఫీస్ ల్యాండ్‌లైన్ నెం. 040-41413314 (ఇ-మెయిల్ ఐడి: ramakrishnaprasadkv@paras.org.in) గారిని సంప్రదించవలసిందిగా సూచించడమైనది.
పైన షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైన పక్షంలో, SARFAESI చట్టం, 2002లోని నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ద్వారా **ప్రైవేట్ ఒప్పందం** పద్ధతిలో వేలం కింద సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించే హక్కు PARASకు ఉంటుంది. పైన పేర్కొన్న తేదీన అమ్మకం నిర్వహించడం మరియు ఇతర వివరాల గురించి **మెస్సర్స్ మెగా బయో పవర్ లిమిటెడ్** యొక్క రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు కూడా ఇది ఒక నోటీసు.

తేదీ: 01.06.2026
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి

ప్రసాదిత్య ARC లిమిటెడ్
గతంలో పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్: డి.నెం.1-55, రాజ ప్రసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మస్జిద్ బండా రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84, CIN: 67120TG2007PLC053327
ఫోన్: 040-41413333, ఇమెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

మెస్సర్స్ ఎంఎస్ఆర్ మెగా బయో పవర్ లిమిటెడ్ యొక్క ఖాతాలో సెక్యూర్డ్ ఆస్తి అమ్మకం కొరకు టెండర్స్-కమ్-వేలం

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కు నిబంధన చూడండి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు 9(1)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.
మెస్సర్స్ ఎంఎస్ఆర్ మెగా బయో పవర్ లిమిటెడ్ నుండి మెస్సర్స్ ప్రసాదిత్య **ARC లిమిటెడ్** (PARC) (గతంలో పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (paras)) కు చెల్లించవలసిన **బకాయి 30-04-2026 నాటికి రూ.167,49,01,194/- (ఒక వంద అర్వై ఏడు కోట్ల నలభై తొమ్మిది లక్షల ఒక వేయి ఒక వంద తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)** ప్లస్ దానిపై తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో సహా రాబట్టుకొనుటకు దిగువ పేర్కొన్న తేదీ, సమయం మరియు ప్రదేశంలో **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" మరియు "ఉన్నవి ఉన్నట్లుగా"** ప్రాతిపదికన సీల్డ్ టెండర్లు కమ్ వేలం ద్వారా SARFAESI చట్టంలోని నిబంధనల ప్రకారం, దిగువ సంతకందారుచే దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి విక్రయించబడుతోందని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

రిజర్వ్ ధర: రూ. 1,80,00,000/-	బయానా: రూ. 18,00,000/-

వరంగల్ జిల్లా, హనుమకొండ, సుబేదారి (హంటర్ రోడ్) వద్ద ఉన్న సర్వే నెం. 1005 లోని 500.55 చదరపు గజాల విస్తీర్ణం గల ఖాళీ భూమి MPL నెం. 1-7-65 (కొత్త), 1/685/1 (పాత), ఎం. వసంతకు చెందినది మరియు దీనికి సరిహద్దులు: తూర్పు: 15' వెడల్పు గల రోడ్డు; పశ్చిమం: బిల్కిజ్ బేగం స్థలం; ఉత్తరం: అబ్దీదా జహాన్ ఇల్లు; దక్షిణం: రోడ్డు.

రుణభారాలు/లిటిగేషన్ జాబితా: లేవు.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనల కోసం, M/s ప్రసాదిత్య ARC లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా, www.paras.org.in/tendersలో అందించిన లింక్‌ను చూడండి.
షెడ్యూల్ ఆస్తి(ల) అమ్మకం, సర్వీస్ ప్రొవైడర్ **http://www.bankeauctions.com** వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్-వేలం అమ్మకం" పద్ధతిని అనుసరించి నిర్వహించబడుతుంది. ఇ-వేలం తేదీ, బిడ్ ఫారం దాఖలు చేయడానికి చివరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంపుదల మొత్తం మరియు ఇ-వేలం సమయం వంటి వివరాలు కింద పేర్కొనబడ్డాయి:

వేలం తేదీ	బిడ్ పెంపుదల మొత్తం	వేలం సమయం
07-07-2026	రూ. 2,00,000	ఉదయం 11.00 గం.

* ఇ-వేలం సమయం – ప్రతి 5 నిమిషాలకు ఆటో పొడిగింపు నిబంధనతో, అనగా, వేలం ముగియడానికి ముందే బిడ్ వేస్తే, ఇ-వేలం ముగింపు సమయం ప్రతి 5 నిమిషాలకు పొడిగించబడుతుంది.
ఈ అమ్మకంలో, సర్వీస్ ప్రొవైడర్ **https://www.bankeauction.com** వెబ్‌సైట్ ద్వారా జరిగే "ఆన్‌లైన్ ఇ-వేలం"లో పాల్గొనవలసిందిగా సాధారణ ప్రజలకు సూచించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరాలు: – మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి: (1) శ్రీ ధరణి కృష్ణ, సంప్రదింపు నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి: (1) **dharani.p@c1india.com & (2) andhra@c1india.com**
పాల్గొనదలచినవారు/బిడ్డర్లు వివరణాత్మక నియమనిబంధనల కోసం **https://www.bankeauctions.com** మరియు **www.paras.org.in/tenders** వెబ్‌సైట్‌లను పరిశీలించాలని సూచించడమైనది. అలాగే, తమ బిడ్ ఫారంలను దాఖలు చేయడానికి మరియు ఇ-వేలం అమ్మకపు కార్యకలాపాలలో పాల్గొనడానికి, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం గురించి ఆన్‌లైన్ శిక్షణ మొదలైన వాటి కోసం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసి ఉంటుంది.
పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు బయానా మొత్తాన్ని RTGS/NEFT/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క దిగువ పేర్కొన్న ఇ-వేలం కలెక్షన్‌కు జమ చేయాలి:

ఖాతా నెం.	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	మెస్సర్స్ ప్రసాదిత్య ARC లిమిటెడ్
బ్యాంకు	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాఖ	మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ – పంజాగుట్ట హైదరాబాద్
IFSC కోడ్	UBIN0577901

వేలంలో పాల్గొనదలచిన బిడ్డర్లు, పైన పేర్కొన్న వేలం పట్టికలో సూచించిన చివరి తేదీలోగా, బయానా డిపాజిట్ చేసినట్లు రుజువు, పాన్ కార్డ్, ఆధార్, చిరునామా మరియు గుర్తింపు రుజువు వంటి అవసరమైన వివరాలతో బిడ్ ఫారాలను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలని సూచించడమైనది.
కాగోరు బిడ్డర్లు, తగువిధంగా పూర్తి చేసిన బిడ్ ఫారం యొక్క హార్డ్ కాపీని, పైన పేర్కొన్న పత్రాల స్వీయ-ధృవీకరించిన కాపీలతో పాటు, రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా, 06.07.2026 తేదీన సాయంత్రం 05.00 గంటలలోపు దిగువ చిరునామాకు చేరేలా పంపాలి:
శ్రీ కె.వి. రామకృష్ణ ప్రసాద్, అధీకృత అధికారి, మెస్సర్స్ ప్రసాదిత్య ఏఆర్‌సి లిమిటెడ్ (గతంలో పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్), డోర్ నెం. 1-55, 4వ అంతస్తు, 'రాజా ప్రసాదము', మసీద్ బండా రోడ్, కొండాపూర్, హైదరాబాద్ 500 084. తపాలా ఆలస్యాలు పరిగణించబడవు. ఇ-వేలంలో పాల్గొనడానికి ముందు, వేలం వేయాలనుకునే వారు ఆస్తులను సందర్శించి, ఆస్తి వివరాలు మరియు సంబంధిత ఎస్.ఆర్.ఓ వద్ద దాని రిజిస్ట్రేషన్ యోగ్యత గురించి పూర్తిగా నిర్ధారించుకోవాలని సూచించడమైనది.
ఆస్తిని తనిఖీ చేయవలసిన తేదీ మరియు సమయం: 25-06-2026, ఉదయం 10.00 గంటల నుండి సా. 4.00 గంటల మధ్య మాత్రమే.
ఈ-వేలం అమ్మకం కింద ఉన్న టైటిల్ ప్రాపర్టీ గురించి తగిన శ్రద్ధ వహించి, సంతృప్తి చెందడం కోసం, ఆసక్తిగల పాల్గొనేవారు వివరణాత్మక విచారణలు, నియమ నిబంధనలు, సందేహాలు, మార్గదర్శకత్వం, షెడ్యూల్ ఆస్తి తనిఖీ, టైటిల్ డీడ్ల కాపీలు మరియు తాజా రుణభారాల సర్టిఫికేట్ల పరిశీలన కొరకు శ్రీ కె.వి. రామకృష్ణ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్, (సంప్రదించవలసిన మొబైల్ నెం. 91-9652250044 – ఆఫీస్ ల్యాండ్‌లైన్ నెం. 040-41413314 (ఇ-మెయిల్ ఐడి: ramakrishnaprasadkv@paras.org.in) గారిని సంప్రదించవలసిందిగా సూచించడమైనది.
పైన షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైన పక్షంలో, SARFAESI చట్టం, 2002లోని నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ద్వారా **ప్రైవేట్ ఒప్పందం** పద్ధతిలో వేలం కింద సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించే హక్కు PARASకు ఉంటుంది. పైన పేర్కొన్న తేదీన అమ్మకం నిర్వహించడం మరియు ఇతర వివరాల గురించి **మెస్సర్స్ ఎంఎస్ఆర్ మెగా బయో పవర్ లిమిటెడ్** యొక్క రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు కూడా ఇది ఒక నోటీసు.

తేదీ: 01-06-2026, ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి